### రచయితను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే


కవిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**షాద్‌నగర్, మే 28, (ప్రభాతవార్త) :** వంగూరి వాచకం పుస్తకాన్ని రచించిన రచయిత గంగిరెడ్డిని ఆదివారం షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఉన్న రచయిత ఇంటికి స్వయంగా వెళ్లి కవి గంగిరెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రచయిత మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి తాను రచించిన పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను చైతన్యం పరిచే ఇలాంటి పుస్తకాలు మరెన్నో రచించాలని గంగిరెడ్డికి సూచించారు. విశ్రాంత ఉపాధ్యాయులైన కవి రచించిన వంగూరి వాచకం చాలా అద్భుతంగా ఉందని, ఇలాంటి పుస్తకాలతో ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




## రేషన్‌డీలర్ల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 28, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రస్తుతం ఖాళీగ ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను భర్తీ చేయటానికి అర్హులైన వారి నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కీసర ఆర్డీఓ రవి పేర్కొన్నారు. ఈ నెల 29నుంచి జూన్ 5వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖాళీగ ఉన్న రేషన్ డీలర్స్ పోస్టు భర్తీకి ఉత్తర్వులు జారీ చేశారు. మేడ్చల్ మండలంలోని అత్వెల్లి, ఎల్లంపేట్, రావల్‌కోల్, ఘన్‌పూర్, పూడురు-1, మునీరాబాద్, లింగాపూర్, శ్రీరంగవరం, సుతారిగూడ, కీసర మండలంలోని కరీంగూడ, అంకిరెడ్డిపల్లి, నాగారం, దమ్మాయిగూడ, తిమ్మాయిపల్లి, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్ మండలంలోని యంనంపేట్ గ్రామాల రేషన్ డీలర్స్‌ను నియమించటం జరుగుతుందని అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలను ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో, కీసర ఆర్డీఓ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

# బిజెపి నాయకుల రాస్తారోకో,ఆందోళన

## బిజెపి ప్రజాప్రతినిధులపై జరిగిన దాడిపై ఖండన

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మే 28, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో బిజెపి ప్రజాప్రతినిధులపై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిన బిజెపి నాయకులు నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దొంగలమైసమ్మ చౌరస్తా (కలెక్టరేట్‌కు వెళ్లె ప్రధాన దారిలో) రాజీవ్‌రహదారిన జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డిల ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన బిజెపి నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసనలు తెలిపారు. ఆదివారం వార్తలో "కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో బిజెపి ప్రజాప్రతినిధుల నిరసనలు" అనే శీర్షిక వెలువడిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం జరిగిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధుల సమావేశంను మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ నిర్వహించటం జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ సమావేశంలో బిఆర్ఎస్,బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు కూడ పాల్గొనటం జరిగింది. దీనిలో బిజెపి ప్రజాప్రతినిధులపై బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఆ పార్టీ నాయకులు పాల్గొని దాడులు చేయటం దారుణమని బిజెపి నాయకులు తీవ్రంగ ఖండించారు. దీనిని నిరసిస్తూ జిల్లా బిజెపి నాయకులు, బిజెపి ప్రజాప్రతినిధులు పాల్గొని రాజీవ్‌రహదారిన రాస్తారోకో నిర్వహించి నిరసనలు తెలిపారు. అయితే ముందస్తుగానే సమాచారం అందుకున్న పోలీసులు ఆ చౌరస్తా వద్ద పోలీస్‌బందోబస్తును ఏర్పాటు చేశారు. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో ఎస్ఐలు మునీందర్,చంద్రశేఖర్,సిబ్బంది విచ్చేసి జోక్యం చేసుకుని రాస్తారోకోను అడ్డుకుని పలువురు బిజెపి నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి అరెస్ట్ చేశారు. ఈ సందర్బంగ మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాప్రతినిధుల సమావేశంలో బిజెపికి చెందిన ప్రజాప్రతినిధులు సమస్యలను లేవనెత్తుతూ, మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నలతో నిలదీస్తే సభలో పాల్గొన్న బిఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, ఆ అధికార పార్టీ నాయకులు బిజెపి ప్రజాప్రతినిధులపై, మహిళా ఎంపిటిసి అని కూడ చూడకుండ దాడులు చేయటం ఎంత వరకు సబబు అని విమర్శించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశం అధికారికంగ ప్రజాప్రతినిధులకు నిర్వహించారా, పార్టీ నాయకులతో నిర్వహించారా అంటూ విమర్శించారు. అయితే బిజెపికి చెందిన శోభను మహిళా ఎంపిటిసి అని కూడ చూడకుండ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బయట వరకు లాగుకుంటూ తీసుకెళ్లటం దారుణమని అన్నారు. ఆమెతో పాటు బిజెపికి చెందిన ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని, ఎంపిటిసి వెంకట్‌రెడ్డిని, మరి కొందరిపై కూడ బిఆర్ఎస్ వారు దాడులు చేస్తూ సభ నుంచి బయటకు లాగేస్తూ పంపటం ఎంత వరకు సబబు అని అన్నారు. సమావేశంలో బిజెపి ప్రజాప్రతినిధులను అవసరమైతే పోలీసులు చేయాల్సింది పోయి బిఆర్ఎస్ పార్టీ వారు బిజెపి ప్రజాప్రతినిధులపై దాడులు చేయటం దారుణమని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారులు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తారా.. మంత్రి మల్లారెడ్డి చెప్పిన విధంగ పనిచేస్తారా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు సమావేశానికి అధికార పార్టీ నాయకులను ఎలా సభలోకి రానిచ్చారని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రజాప్రతినిధులపై చేసిన దాడిని తీవ్రంగ ఖండిస్తున్నట్లు, బిఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ దోరణిలో వెళుతుందని ప్రజలు రానున్న రోజుల్లో గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. గ్రామాలకు, పట్టణాలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో వెళ్లితే ప్రజలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు డబుల్‌బెడ్‌రూమ్‌లు,


దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద రాజీవ్‌రహదారిన జరిగిన బిజెపి నాయకులు రాస్తారోకో చేసిన దృశ్యం


రాజీవ్‌రహదారిన బిజెపి నాయకుల రాస్తారోకో చేయటంతో జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డిని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకుంటున్న దృశ్యం

రైతు సమస్యలపై, గ్రామాలకు నిధుల కేటాయింపుపై నిలదీస్తారని ఆయన స్పష్టం చేశారు. బిజెపి ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాప్రతినిధుల సమావేశంలో మంత్రి మల్లారెడ్డిని సమస్యలపై ప్రశ్నిస్తే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులను ప్రోత్సహించి దాడులు చేసి బయటకు పంపేలా చేయటం దారుణమని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు అమరం మోహన్‌రెడ్డి, ఎంపిటిసి ఎస్.వెంకట్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్, ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యులు మహిపాల్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, జిల్లా నాయకులు వంగరి హృదయ్‌కుమార్, పి.కుమార్‌గౌడ్, మండలాల నాయకులు జగన్మోహన్‌రెడ్డి,భస్వరాజ్, ప్రవీణ్, పలువురు నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.


షాద్‌నగర్ ముఖ్యకూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**షాద్‌నగర్, మే 28, (ప్రభాతవార్త) :** మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి టీడీపీ నాయకులు ఘనంగా నివాళులరినపంచారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేదల పక్షపాతిగా ప్రజలకు విశేష సేవలు అందజేశారని వారు కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసిన గొప్ప నాయకుడు అన్నారు. రాజకీయంగా ఎంతో మంది నాయకుల ఎదుగలకు ఆయన చేసిన కృషి ఎన్నటికి మరువలేమని వారు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, గందం ఆనంద్, కర్ణకోట రమేష్, కావలి నర్సింహులు, విట్టాల అంజయ్య, అనంతయ్య, కమ్మదనం కుమార్, కృష్ణయ్య, బాల్‌రాజ్, భాస్కర్‌రెడ్డి, బక్కని శ్రీనివాసులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**బీవీ రావు నగర్‌లో....** షాద్‌నగర్ శివారులోని బీవీ రావునగర్‌లో ఎన్టీఆర్ శత జయంతిని ఘనంగా నిర్వహించారు. కమ్మసేవా సమితి రాష్ట్ర కార్యదర్శి పాతూ రి వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎన్టీఆర్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీయు ఛైర్మన్ రాజావరప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు మోహన్‌రెడ్డి, ఖాజాపాష, కార్మిక నాయకుడు పినపాక ప్రభాకర్, కమ్మ సేవా సమితి నాయకుడు మలినేని సాంబశివరావు, జి.వసం తరావు, నాగేశ్వర్‌రావు, చికెన్ సెంటర్ శ్రీనివాస్ రావు, కూకట్ల సత్యనారాయణ, మోహన్‌రావు, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, సురేష్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


బీవీరావు నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**దేవరయాంజాల్ గ్రామంలో..**


ఎన్టీర్ జయంతి సందర్భంగ ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన దృశ్యం

**శామీర్‌పేట, మే 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ సిఎం స్వర్గీయ ఎన్టి రామారావు వంద (100)వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి దేవరయాంజాల్ గ్రామ నాయకులు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలో ఉన్న ఎన్టీర్ విగ్రహం వద్ద వందవ జయంతి కార్యక్రమాన్ని నాయకులు బిటెక్ సాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిటెక్ సాయితో పాటు కరుణాకర్‌రెడ్డి, నవకాంత్‌గౌడ్, వెంకటేశ్‌పటేల్, సతీష్‌యాదవ్, నర్సింహ్మారెడ్డి, జయకృష్ణ, నరేందర్‌రెడ్డి, పవన్‌చారి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 28, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం 29న జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లు చేస్తున్నందున సోమవారం ఉదయం కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ కోరారు.

**ఆమనగల్లులో..** **ఆమనగల్లు, మే28, ప్రభాతవార్త:** విశ్వవిఖ్యాత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకలను మండల కేంద్రంలో అభిమానులు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాను ఎగురవేసి సంబురాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. ఈసందర్భంగా మండల టీడీపీ సీనియర్ నాయకులు కండె భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంగలి శ్రీధర్‌లు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా ఆయన చేపట్టిన సంస్కరణలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని అన్నారు. మహిళలకు కుటుంబ ఆస్తిలో హక్కు, మండల వ్యవస్థ ఆవిష్కరణ వంటి ఎన్నో సంస్కరణలు రాష్ట్రాభివృద్ధికి దోహదపడ్డాయన్నారు. ప్రతి తెలుగువాడి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడని వారు కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ పార్టీ శ్రేణులు, అభిమానులు కాలె మల్లయ్య, గుండ్రాతి కుమార్‌గౌడ్, చలిచీమల పెంటయ్య, పూసలి వెంకటేష్, ఖాదర్, నర్సింహ్మా, కాలే శివ, నర్సింహ్మా, శీలం వెంకటయ్య, రహీమ్, పాండునాయక్, శివ, శంకర్, జగన్ తదితరులు ఉన్నారు.


ఆమనగల్లులో కేక్ కట్ చేస్తున్న తెలుగు తమ్ముళ్ళు

## మహానాడులో కల్వకుర్తి తమ్ముళ్ళు

**ఆమనగల్లు, మే28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో జరగుతున్న టీడీపీ మహానాడులో కల్వకుర్తి నియోజకవర్గంకు చెందిన పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గం కోఆర్డినేటర్ అందెకర్ యాదిలాల్ నేతృత్వంలో పార్టీ సీనియర్ నాయకులు కండె సత్యం, అర్థం నర్సింహ్మా, ఎన్టీ పంచాక్షరీ, వజ్రలింగం, ఎన్టీ శ్రీనాథ్‌లు హాజరైనారు. మహానాడు ప్రాంగణం జన సంద్రంగా ఉందని, టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని కోఆర్డినేటర్ అందెకర్ యాదిలాల్ తెలిపారు.


ఎన్టీఆర్ చిత్రపటం ముందు కల్వకుర్తి తెలుగు తమ్ముళ్ళు

# అంబేద్కర్ అందరికి దేవుడు

### ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారూర్ మే28,ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని వికారాబాద్ జిల్లా పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.ఆదివారం ధారూర్ మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ....బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా అంబేద్కర్ అందరికి దేవుడన్నారు.నేడు మనం ఇక్కడ ఉన్నమంటే ఆయన కృషి వల్లే అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,సర్పంచ్ చంద్రమౌళి, ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు మోయ్స్,మాజీ చైర్మన్ హనుమంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నర్సింలు,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,విద్యార్థి సంఘం అధ్యక్షుడు శశాంక్, టౌన్ యూత్ అధ్యక్షుడు మహేష్, మండల ప్రధాన కార్యదర్శిలు రాజుగుప్తా,అంజయ్య,వేద సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

**కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ**

కార్యకర్తలకు ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.ధారూర్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కేతావత్ ఉమ్లి భాయ్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు మరణించగా, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ ప్రమాద భీమా రెండు లక్షలు చెక్కును ఎమ్మెల్యే స్వయంగా కార్యకర్త ఇంటికి వెళ్లి అందించారు.


బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే


ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు నాయకులు

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్,బిజెపి నేతలు

**ధారూర్ మే28,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ జనరంజక పాలన చూసి బిఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.మండలంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సమక్షంలో మండల కాంగ్రెస్,బిజెపి పార్టీ సీనియర్ నాయకులను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు.కెసిఆర్ అభివృద్ధి పితామహుడని ,తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,మండల ప్రధాన కార్యదర్శులు రాజు గుప్తా,అంజయ్య,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ చంద్రమౌళి,శశాంక్,టౌన్ యూత్ అధ్యక్షుడు మహేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి : కలెక్టర్

**వికారాబాద్, మే 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. జూన్ 2 ండి 22 వ తేదీ వరకు ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించ ఎన్న దశాబ్ది ఉత్సవాల ు పురస్కరించుకుని ఆదివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు, చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రధానంగా తెలంగాణ ఏర్పడిన తరువాత గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ఆయా శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వివిధ వర్గాల ప్రజలకు చేకూర్చిన లబ్ది, సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా తగు ఏర్పాట్లు ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించాలని సూచించారు. ముఖ్య కూడళ్ల ు విద్యుద్దీపాలతో అందంగా అలంకరించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు, అపశ్రుతులకు తావు లేకుండా అట్టహాసపు ఏర్పాట్ల నడుమ జిల్లా వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాల ు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజాప్రతినిధుల ు ఆహ్వానిస్తూ, అన్ని వర్గాల ప్రజలు, ప్రభుత్వ అధికారులందరూ ఈ వేడుకల్లో భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యా లయాలు అందంగా అలంకరించాలన్నారు.అన్ని మండలాలలో ఎంపీడీవోలు, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ప్రముఖ పాత్ర వహించి కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే సోమవారం మండల కేంద్రాలతో పాటు మున్సిపార్టీలలో సమావేశాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలలో ప్రభుత్వం చేపట్టిన ప్రగతి వివరాల ు తెలియజేయాలన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

## మోడీ తొమ్మిదేళ్ల పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

### -జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

**ఆమనగల్లు, మే28, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపట్టిన సుస్థిర పాలన, దేశాభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్ళాలని జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. కేంద్ర ప్రభుత్వ విజయాలను క్షేత్ర స్థాయిలో గడప గడపకు చేరవేసి ప్రజలకు తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణరావు అధ్యక్షతన ఆమనగల్లు పట్టణంలోని భవాని గార్డెన్స్‌లో ఆదివారం భాజాపా మండల పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత, జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనులు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసంధర్బంగా జరిగిన సమావేశంలో ఆచారి మాట్లాడుతూ పార్టీ బలోపేతం, వచ్చే ఎన్నికలకు అవలంభించవలసిన వ్యూహాలు, భివిష్యత్తు కార్యాచరణపై శ్రేణులకు వివరించారు. మే30 నుండి జూన్ 30 వరకు జరిగే మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురించి వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడూ ప్రజలలోకి తీసుకువెళ్ళాలని ఆయన సూచించారు.ఈసంధర్బంగా బూత్ స్వశక్తి కరణ్ నిర్వహణపై సమీక్ష నిర్వహించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, తల్లోజు వెంకటయ్య, గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, శ్రీకాంత్‌సింగ్, దుద్దు కృష్ణయాదవ్,చెన్నకేశవులు, తల్లోజు విజయ్ కృష్ణ, మేడిశెట్టి శ్రీధర్, వరికుప్పల శ్రీనివాస్, గోరటి యాదగిరి, పద్మప్రశాంత్, పారేశ్, యాదయ్య, సక్రు, పత్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు నాయకులు నివాళులు

**ఘట్‌కేసర్, మే 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి-టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 100వ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ఎస్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్దార్ పాపన్న చౌరస్తాలో ఎన్‌టిఆర్‌చి చిత్రపటానికి నాయకులు నివాళులు అర్పించారు. మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు నందమూరికి నివాళులు అర్పించి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, జిల్లా, నాయకులు వేణుగోపాలరావు, కొత్త బిక్షపతి, పాటి సురేందర్‌రెడ్డి, బొట్టు సూరి, మహేశ్, మహ్మద్ యాసిన్, గుర్జకుంట చంద్రయ్య, తిరుపాల్, ప్రభాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మధుసూధన్‌గౌడ్, కృష్ణ, విష్ణు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ప్రకటించాలి : గౌరి శంకర్ యాదవ్



రెజిమెంటల్ బజార్‌లో మాజీ సిఎం ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు గౌరి శంకర్ యాదవ్, టీ.ఎన్.నరహరి తదితరులు

కంటోన్మెంట్,మే 28 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో దివంగత ముఖ్య మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తోనే రాజకీయ చైతన్యం వచ్చిందని, ఆ మహానుబావుడు చేసిన సేవలను గుర్తించి భారత రత్న అవార్డు ప్రకటించాలని మల్కాజిగిరి పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.గౌరి శంకర్ యాదవ్, కేంద్ర సెన్‌సార్ మాజీ బోర్డు సభ్యుడు టీ.ఎన్.నర హరిలు తెలిపారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకొని ఆదివారం కంటో న్మెంట్ మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్, షేక్‌బాబు, నాందేవ్,అశోక్ యాదవ్, శ్రీధర్, మహేందర్ యాదవ్, దత్తూబాయ్, శంకర్, లక్ష్మణ్, గణేష్ పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో ప్రధానీ మోదీ 'మన్ కీ బాత్'

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ పరిధి లోని వివేకానందనగర్, గౌతమి స్కూల్ వద్ద డివిజన్ బిజెవైఎం నేత సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి 101వ 'మన్ కీ బాత్' కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బిజెవైఎం పూర్వ నగర అధ్యక్షుడు ఎ.వినయకుమార్ హాజరయ్యారు. స్థానికుల పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన ప్రసంగాన్ని ఆసాంతం విన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నేతలు ఆనంద్‌రావు, మనోహార్, శ్రీకాంత్, రఘు, స్థానికులు పెంటయ్య, రాజయ్య, భారతి, సుగుణ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

ధర్నాచౌక్, మే 28, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని జిల్లా కార్యాలయంలో పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ముఖ్య అతిధిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు భారత రత్న పురస్కారం అందచేయాలకు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. ప్రతి మండలంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుచేసే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ ఉత్సవాలలో టీడీపీ సికింద్రాబార్ పార్లమెంట్ సభ్యులు పి.సాయిబాబా, నాయకులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, సి.హెచ్.విజయశ్రీ, జి.యాదగిరిరావు, ఆర్.భాస్కర్, ప్రమీల, ఝాన్సీ, పరశురాం, ఓ.వెంకటేష్, శ్రీనివాస్‌నాయుడు, నల్లా అనిల్, ఎన్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరసావర్కర్ విగ్రహానికి నివాళ్లు



వీర్ సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

బేగంబజార్,మే 28 ప్రభాతవార్త: తెలంగాణ భజరంగ్ సేనా ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు వీరసావర్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా సలహాదారులు ప్రవీణ్‌దూబే,ఉపాధ్యక్షులు నంద కిషోర్‌అగర్వాల్, శ్రీనివాస్‌గుప్త,మనోజ్ మొగులాది, వికాస్‌సింగ్,ప్రవీన్‌యాదవ్,ఎస్.కె.శర్మ,టి.సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.కాగా ది కేరళ స్టోరీ సినిమాను తిలకిం చేందుకు విద్యార్థినులకు ఉచితంగా టిక్కెట్లను అందచేశారు.

## 39 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



అఫ్జల్‌గంజ్,మే 28 ప్రభాతవార్త: మాసబ్ ట్యాంకు పోచమ్మబస్తీ ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి 39వ ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు.ఈసందర్భంగా టిఎన్‌జిఓ విద్యాశాఖ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ మాట్లాడుతూ గత 39 వారాలుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు,భాద్యతలు నేటి యువత,యువకులు తెలుసు కోవాల్సిన అవసరం ఎంతై నా ఉందన్నారు. ఈకార్య క్రమంలో బస్తీవాసులు రవీందర్, వెంకటేష్,జి.మహేష్‌గౌడ్,పి.శ్రీనివాస్, నవనీత్,మల్లేష్,బబ్లు, ప్రవీణ్,శ్రీహరిగౌడ్,ప్రతాప్‌గౌడ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

చాంద్రాయణగుట్ట, మే 28 ప్రభాతవార్త : తెలుగుజాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని చాంద్రా యణగుట్ట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నాగు నాగేష్ కొనియాడారు. ఎన్‌టిఆర్ శత జయంతిని పురష్క రించుకొని ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

## రక్తచలన సంగీతం' పుస్తకావిష్కరణ



ప్రసంగిస్తున్న గాయనీ విమలక్క

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: పీడీఎస్‌యు నాయకుడు, విప్లవ రచయిత రిక్కల సహదేవ్‌రెడ్డి(రిసారె) 35వ వర్ధంతి సందర్భంగా ఆయన రచనలు, ఆయనపై వెలు వడ్డ స్పందనలతో కూడిన 'రక్తచలన సంగీతం' పుస్తకా విష్కరణ ద్వితీయ ముద్రణ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని తెలంగాణ ప్రజాసాంస్కృతిక కేంద్రంలో అరుణోదయ విమలక్క అధ్యక్షతన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్ బైరాగి, మల్లూర్,పీడీఎస్‌యు(విజృంభన) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్లూరి విజయ్ నిర్వహణలో జరిగింది. ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన అనం తరం రాజేశ్వరి, లక్ష్మీ, రాము మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంతోష్, ఎనిశెట్టి శంకర్, అన్నవరం దేవేందర్, కట్టా భగవంత్‌రెడ్డి, గురువారెడ్డి, ప్రొఫెసర్ వినయ బాబు, అల్లూరి విజయ్, రాజు, మల్సూర్, పి.కిషన్, బైరాగి, స్త్రీవిముక్తి నాయకు రాలు పద్మ, కె.అంజయ్య, పి.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులు పాడిన పాటలు అందరిని అలరించాయి.

## తెలుగు ప్రజల హృదయాలలో ఎన్‌టిఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారు

సైఫాబాద్, మే 28 ప్రభాతవార్త: విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు శతజయంతి కార్యక్రమం ఆదివారం నాడిక్కడ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగింది. తొలుత రామారావు చిత్రపటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు చలన చిత్రరంగంలో మకుటం లేని మహారాజుని ఆనేక రకాలైన పాత్రలలో నటించి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. రాజకీయాలలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ప్రజల కోసం ఎంతో కృషి చేశారని, ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శారద, అజయ్, పార్వతి, రాము, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : గజ్జెల నాగేశ్

కంటోన్మెంట్, మే 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిస్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. 5వ వార్డు కాకగూడలోని జడల మైసమ్మ దేవాలయానికి వచ్చే భక్తులు, చుట్టుప్రక్కల వారి సౌకర్యార్థం గజ్జెల నాగేశ్ సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు,చుట్టుప్రక్కల వారి సౌకర్యార్థం వచ్చే బోనాల జాతరను దృష్టిలో ఉంచుకొని తన సొంత నిధులతో మరుగు దొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, బిఆర్‌ఎస్ నేతలు పెద్దాల నరి ్సంహ్మా, రావుల సతీష్, శ్రీనివాస్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## సింహవాహిణి మహంకాళి ఆలయం నూతన కమిటీ ఎన్నిక



చాంద్రాయణగుట్ట, మే 28 ప్రభాతవార్త : రానున్న ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలను పురష్కరించుకొని లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి ఆలయం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం అమ్మవారి ఆలయంలో ఫోర్‌మెన్ కమిటీ సభ్యులు, సలహాదారులు కాశీనాథ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో 2023 ఆషాడమాస బోనాల ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా సి.రాజేందర్ యాదవ్, కన్వీనర్‌గా అరవింద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బి.మారుతీ యాదవ్, కోశాధికారిగా పోసాని సదానంద్ ముదిరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎన్నుకున్న రాజేందర్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అందరి సహకారంతో ఈ సారి 2023 ఆషాడమాస బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీ ప్రకటించి బోనాల ఏర్పాట్లను వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శివ కుమార్ యాదవ్, సురేందర్ ముదిరాజ్, బద్రీనాథ్ గౌడ్, షిరారాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: చిక్కడపల్లిలోని వివిధ ప్రాంతాలలో ఆదివారం కూడా టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్ మూదిరాజ్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు సంబంధించిన ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ పోటీలలో ఎవరైనా పాల్గొన వచ్చుని, విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయన్నారు. నియోజకవర్గం స్థాయిలో ప్రథమ స్థానంలో వచ్చే మహిళకు ఎలక్ట్రిక్ స్కూటర్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి వై.శ్రీనివాస్, బాగ్‌లింగంపల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాజు, ఓబీసీ కన్వీనర్ వరద రాజు, సీనియర్ నేత లక్ష్మణ్, ఓబీసీ కోఆర్డినేటర్ ఆనంద్‌మూదిరాజ్, ఓబీసీ నేత నాగసాయి, గ్రేటర్ యూత్ కాంగ్రెస్ నేత వల్లబ్‌రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ శివ, ఉదయ్, పర్వతాలు, ఓబీసీ కోఆర్డినేటర్ రాములు, సీనియర్ కాంగ్రెస్ నేత హనుమంత్, ఓబీసీ వైస్‌చైర్మన్ చక్రం పాటు ముషీరాబాద్ నియోజకవ ర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

### బిజెపిని భూస్తాపితం చేస్తాం: గజ్జల కాంతం హెచ్చరిక



ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కార్యకర్తలు

సైఫాబాద్, మే 28 ప్రభాతవార్త: ఢిల్లీలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు నామకరణం చేయకపోవడాన్ని, పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముచే ప్రారంభోత్సవం చేయించకపోవడాన్ని నిరసిస్తూ ఆనేక మంది ప్రధాని నరే ంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్గం చేశారు. తొలుత తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో ఆదివారం ఆనేక మంది నాయకులు, కార్యకర్తలు ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహాం వద్ద నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ గజ్జల కాంతం మాట్లాడుతూ నరేంద్రమోదీ 9 ఏళ్ళ క్రితం ప్రధాన మంత్రిగా కాగానే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే తాను ప్రధాన మంత్రిగా అయ్యానని గొప్పలు చెప్పిన మోదీ నేడు మరిచిపోయారని ఆరోపించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని దేశంలోని కోట్లాది మంది ప్రజలు ముక్తకంఠంతో కోరుతుంటే ఆవేమి మోదీ లెక్కచేయలేదని విమర్శించారు. ఆదివాసీ గిరిజన ముద్దు బిడ్డ అయిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముచే రాజ్యాంగం ప్రకారం పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించవలసి ఉండగా మోదీ ఇవేమి పట్టించుకోకుండా బ్రిటిష్ పాలకుల తోత్తు అయిన ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు వినాయక్ దామోదర్ సావర్కర్ జయంతి సందర్భంగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం సిగ్గు చేటని ఆయన నిశితంగా విమర్శించారు. రాజ్యాంగాన్ని నరేంద్రమోదీ అమలు చేయకుండా అంబేద్కర్‌ను అవమానపరుస్తున్నారని ఆరోపించారు. బిజెపి విధానాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో బిజెపిని భూస్తాపితం చేస్తారని ఆయన హెచ్చరిచారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రైవేటు ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు గంధం రాములు, మున్నూరు కాపు మహిళా సంఘం అధ్యక్షురాలు మంజులా వాణి, తెలంగాణ వడ్డెర కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు దేరంగుల రామకృష్ణ, మోహన్‌నాయక్, ఓదేలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్‌లో ఎమ్మెల్యే వివేక్ ప్రగతి యాత్ర



శంకుస్థాపన కార్యక్రమంలో స్థానికులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్,మే28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ ప్రగతినగర్‌లో ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రగతి యాత్ర చేపట్టి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రగతినగర్‌లో రూ.40లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు, రూ.37లక్షలతో అభివృద్ధి చేసిన పార్కు, రూ.27లక్షలతో మజీద్ పార్కు, రూ.65లక్షలతో బతుకమ్మ ఘాట్ జంక్షన్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.1.28కోట్లతో పూర్తి చేసిన సీసీ రోడ్డు, రూ.65లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రైనేజీని ప్రారంభించారు. అదే విధంగా ప్రగతినగర్‌లో వీర్ భగత్ సేవక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌లో ఫైనల్ మ్యాచ్‌ను ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే గెలుపొందిన జ ట్టుకు ట్రోఫీని అందజేశారు.

**మరో కార్యక్రమంలో..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతినగర్ కమాన్ వద్ద విశ్వ విఖ్యాత నటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిధిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటుడిగా, పరిపాలనా దక్షుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలుగు ప్రజలకు చేసిన సేవలు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు,కార్పొరేటర్లు చల్లా ఇంద్రజిత్‌రెడ్డి,చిట్ల దివాకర్,ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

# పోషించిన పాత్రలన్నింటికి ఎన్టీరామారావు వన్నెతెచ్చారు

### ప్రఖ్యాత గాయని పి.సుశీల



ప్రఖ్యాత గాయని పి.సుశీలను సత్కరిస్తున్న శ్రీనివాస్, శ్రీరామ్, సుబ్రహ్మణ్యం

రవీంద్రభారతి, మే 28 ప్రభాతవార్త : తెలుగు చలనచిత్రసీమలో ఎన్టీరామారావు ఏపాత్ర పోషించినా ఆ పాత్రలో ఇమిడిపోయి వన్నెతెచ్చిని మహోన్నత నటుడన్న ప్రఖ్యాత సినీనేపథ్య గాయని, ప్రతిష్టాత్మక రఘుపతి వెంకయ్యనాయుడు అవార్డు గ్రహీత పి.సుశీల ఆయనతో తనకున్న సానిహిత్యాన్ని తెలుపుతూ రామారావు స్మరించుకొంటూ ఉద్వేగానికి లోనయ్యారు. ఎన్.టి.రామారావు నటించిన సినిమాల్లో తాను పాడిన ఆద్భుతమైన పాటలను సుమధురరంగా ఆలపించి ప్రేక్షకులను తన్మయుల్ని చేశారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, శకపురుష డు పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శతజయం తిని పురస్కరించుకొని అమెరికాలోని ప్రవాస భారతీయ ప్రముఖులు శ్రీనివాస్ చిమట, శ్రీరామ్ సుంకరల సౌజన్యంతో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ బృందావనం ఆధ్వర్యంలో ప్రఖ్యాత సినీనేపథ్య గాయని, గానకోకిల పి.సుశీలకు ఆత్మీయ సత్కారం వైభవోపేతం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన అమెరికాలోని ప్రవాస భారతీయులు శ్రీనివాస్ చిమట, శ్రీరామ్ సుంకర, నిర్వాహక సంస్థ బృందావనం అధిపతి వై.సుబ్రహ్మణ్యం, వర్ధమాన గాయనీగాయకులతో కలిసి గానకోకిల పి.సుశీలకు ఘనంగా ఆత్మీయ సత్కారం గావించారు. సభకుముందు సభానంతరం కృషి ఉంటే మనుషులు ఋుషులవుతారు శీర్షికన ప్రఖ్యాత గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల, ఎస్.జానకి తదితరులు ఆలపించిన ఆణిముత్యాల్లాంటి ఎన్టీఆర్ చలనచిత్ర గీతాలతో స్వరాభిషేకం పేరిట వర్ధమాన గాయకులచే సినీసంగీత విభావరి హాజరైన అశేష ప్రేక్షకులను ఎంతగానో రంజింపజేసి సంగీతలోకంలో విహరింపజేసింది.

### సిఎం కెసిఆర్‌కు అభినందనలు తెలిపిన బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌శర్మ

కంటోన్మెంట్,మే 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణులకు ఈ నెల 31న గోపన్నపల్లిలో ముఖ్య మంత్రి కేసిఆర్ చేతుల మీదుగా బ్రాహ్మణ భవనం నిర్మిం చేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సన్నీదానం మహేశ్ శర్మ,ఉపాధ్యక్షులు ఎం.మధుసూదన్ శర్మ,ప్రధాన కార్యదర్శి ఎస్.సంతోష్ శర్మ, కార్యదర్శులు శ్రీహరి శర్మ, శ్యామ్, సురేశ్‌క్రిష్ణ శర్మలు ముఖ్య మంత్రి కేసిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపినట్లు రాష్ట్ర అధ్యక్షులు మహేశ్ శర్మ తెలిపారు.

## నేరాలు తగ్గించడంలో సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర : ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పోరేటర్లు గీతా ప్రవీణ్, రజిత పరమేశ్వర్‌రెడ్డి, ఏసీపీ నరేష్ రెడ్డి

నాచారం, మే 28 ప్రభాతవార్త: నేరాలు తగ్గించడంలో సీసీకెమెరాలు ప్రముఖ పాత్రవహిస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ వ్యవస్థలో భాగంగా ఉప్పల్ ఆదర్శనగర్ అపురూపా వెల్ఫేర్ అసోసియేషన్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన సీసీకెమెరాల ప్రారంబోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి హాజరై మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, కార్పోరేటర్లు రజితపరమేశ్వర్‌రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరరహిత సమాజం కోసం అపార్టుమెంట్ల వాసులు ముందుకు వచ్చి సీసీకెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సుచించారు. ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి బద్రతలను పరిరక్షించడంలో సీసీకెమెరాల పాత్ర ఎంతో ఉందన్నారు. అసోషియేషన్ వారు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్ర మంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, గోపాల కృష్ణ, శాకమూర్తి, హరీష్ స్వరూప్, గోపాల కృష్ణ, శ్రీనిల్, అనిల్, ప్రసన్నతో పాటు బీఆర్ఎస్ నాయకులు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, లేతాకుల రఘుపతి రెడ్డి, కృష్ణమాచారి, శ్రీనివాస్ రెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

**చిల్కానగర్‌లో మంచినీటి పైపులైన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

సితారామకాలనీలో రూ.5.20 లక్షల వ్యయంలో ఏర్పాటు చేసిన మంచినీటి పైపులైన్ పనులను ఎమ్మెల్యేభేతి సుభాష్ రెడ్డి స్థానిక కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు.

## తెలుగు జాతి కీర్తిని అవనికి చాటిన మహానేత ఎన్టీఆర్ : మంత్రి తలసాని

### దాన వీర శూర కర్ణ సినిమాను 500 సార్లు చూశాను ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనమంతా నడుం బిగించాలి



మణికొండలోని చిత్రపురి కాలనీలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నార్సింగి, మే 28 ప్రభాతవార్త : తెలుగు జాతి కీర్తిని అవని అంతటికి చాటిన మహా నేత విశ్వవిఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ అని రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీర్ శతజయంతి వేడుకలను పురస్కరించుకొని చిత్రపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వల్లభనేని అనిల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన "ఎన్టీఆర్ విగ్రహాన్ని" మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తలసాని మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగ పురుషుడు, భూమి ఉన్నంత కాలం ఆయన నామ స్మరణం కొనసాగుతూనే ఉంటుందన్నారు. సినిమా రంగంలో అయినా, రాజకీయ రంగంలో అయినా మకుటం లేని మహర్షి ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రతినాయక పాత్రలలో సైతం హీరోయిజం చూపించిన విలక్షణ నటులు అని తెలిపారు. దాన వీర శూర కర్ణ సినిమాను 500.సార్లు చూశానని మంత్రి స్పష్టం చేశారు. పౌరాణికం, జానపద సినిమాలలో ఎన్టీఆర్‌ను మించిన నటుడు లేడని, మళ్లీ రాడని పేర్కొన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి పాత్రలలో ఒదిగిపోయి ఆ దేవదేవుళ్లు ఇలాగే ఉండేవారేమోనని కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. అణగారిన వర్గాలకు రాజ్యాధికారం ఇవ్వాలన్న కసితో 1982.లో టిడిపిని స్థాపించి కేవలం 9.నెలల కాలంలోనే అధికారంలోకి తెచ్చారన్నారు. దేశమంతా ఇందిరాగాంధీ గాలి నడుస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎన్టీఆర్ గాలి వీచిందన్నారు. ఆనాడు యువతను పెద్ద ఎత్తున రాజకీయంలోకి ఆహ్వానించి పదవులిచ్చి, ఆశీర్వదించడం వల్లనే ఈనాడు నాలాంటి నాయకులు రాజకీయంలో ఉంటున్నారన్నారు. నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో 80.శాతం మంది నాయకులు ఎన్టీఆర్ బిక్షతోనే రాజకీయంలో రాణిస్తున్నారన్నారు. నేటి సమాజం అంతా ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సీనియర్ నటులు మురళీమోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ శక పురుషుడని తెలిపారు. అంతటి మహా నటుడితో కలిసి నటించే అవకాశం లభించడం నా అదృష్టమన్నారు. చిత్రపురి కాలనీ ఏర్పాటుకు సహకరించిన ఆందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ తనయుడు మోహనకృష్ణ, మురళీ మోహన్, పరుచూరి గోపాలకృష్ణ, నాగేశ్వర్‌రావ్, బ్రహ్మానందరావ్, కళ్యాణ్, రామకృష్ణ దంపతులు, బసిరెడ్డి, దామోదర ప్రసాద్, అనుపమారెడ్డి, హైమాంజలి అనిల్ దంపతులకు ఎన్టీఆర్ జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మణికొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, పలువురు సినీరంగ పెద్దలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సినీరంగంలో రారాజు విరాజిల్లిన వ్యక్తి ఎన్టీఆర్ : పలుస బాల్‌రాజ్‌గౌడ్

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: సినీరంగంలో రారాజుగా విరాజిల్లుతూ రాజకీయాల్లో తనకంటు ఓ ముద్ర వేసుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అని టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు 100వ జయంతి సందర్భంగా ఆదివారం చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వీధిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం పేదలకు ఆహారపొట్లాలను పంపిణీ చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రమోహన్‌గౌడ్, శివకృష్ణ, ఉదయ్ గుప్త, సుబ్బయ్య, పుల్లయ్య, గోపాల్, అన్నపూర్ణ, వీణాదేవి తదితరులు పాల్గొన్నారు. పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేసిన మహనాయుడు అని అన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటురాజకీయ రంగంలో,అటు చలనచిత్ర రంగంలో తనకంటు ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.

తెలంగాణ రా ష్ట్రం ప్రస్తుతం జరిగిన అభివృద్ధి అంతా ఆనాడు ఎన్టీఆర్, తర్వాత ఉభయ తెలుగు రాష్ట్రాలకు సిఎంగా వ్యవహరించిన చంద్రబాబునాయుడు కృషి వల్లేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. దొరల పాలన నుంచి విముక్తి తెచ్చారన్నారు.

## మైనార్టీలకు అండగా కెసిఆర్ ప్రభుత్వం: ఎడ్ల సుధాకర్‌రెడ్డి



అమ్మాద్‌నగర్‌లో దిల్సే మూలాకత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి, చిత్రంలో గరిగంటి రమేష్ తదితరులు

హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త : అంబర్‌పేట డివిజన్ పరిధి లోని అమ్మాద్‌నగర్‌లో మైనార్టీల దిల్సే మూలాకత్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అంబర్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యంగా మైనార్టీలకు కెసిఆర్ అండగా ఉంటున్నారని, వచ్చే ఎన్నికల్లో తిరిగి కెసిఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి తీసుకురావడంతో మైనార్టీలు ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, నాగేష్‌గౌడ్, మైల జనార్ధన్, జెడి రాహుల్, దిలీప్‌కుమార్, ఎండి బాబా గౌస్ పాషా, ఎండి ఖైయూమ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి


బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్‌లో ఎస్.జి.ఎఫ్.క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ నేత శ్రీగణేష్

కంటోన్మెంట్, మే 28 ప్రభాతవార్త: క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఎదిగేందుకు తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు తగిన ప్రోత్సాహన్ని అందించాలని మల్కాజిగిరి పార్లమెంట్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీగణేష్ పౌండేషన్ (ఎస్.జి.ఎఫ్) సంస్థ వ్యస్తాపకుడు, బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ ఆధ్వర్యంలో ఆదివారం బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీగణేష్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మహిళలకు వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వడం, అనేక ప్రాంతాల్లో మినరల్ వాటర్‌లో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం, ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. శ్రీగణేష్ మాట్లాడుతూ తన సొంత నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ టోర్నమెంట్స్‌లో 32 జట్లు పాల్గొన్న క్రీడాకారులకు ట్రోఫీతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్,ఇమ్రాన్, అరుణ్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, శరత్, నిఖేశ్,ప్రతాప్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వల్ల రాజకీయ రంగంలోకి వచ్చిన విద్యావంతులు

**రాష్ట్ర పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త**

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ పెట్టి ఎందరో విద్యావంతులను రాజకీయరంగంలోకి తీసుకువచ్చారని తెలంగాణ రాష్ట్ర పోలిసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త అన్నారు. శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో పద్మశ్రీ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జయంతి సభ త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ అవినీతి ఆస్కారం లేని రాజకీయాలు కావాలని ఎనీఆర్ ఆకాంక్ష అని, అందుకే విద్యావంతులు, మేధావులకు పార్టీ టికెట్లు ఇచ్చి ప్రోత్సహించారని గుర్తు చేశారు. నేడు రాజకీయంలో ఉన్న ఎందరో ప్రముఖులకు ఎన్టీఆర్ ప్రేరణ అని అన్నారు. కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీరంగంలో కానీ రాజకీయ రంగంలో నైనా ఒక సంచలనం, ఒక ప్రభంజనం అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కూచిపూడి నాట్యగురువు, కేంద్ర నాటక అకాడమి(న్యూఢిల్లీ) సభ్యుడు డాక్టర్ ఎస్.వి.భారతి, సినీనటుడు మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్ మూదిరాజ్**

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్‌మూదిరాజ్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యపార్కులో కాంగ్రెస్ నేత సి.పర్వతాలు హైదరాబాద్ నగర కాంగ్రెస్ వికలాంగుల విభాగం కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆయనకు నియామకపత్రాన్ని అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నియామకపత్రాలను అందించిన అనంతరం నాగేశ్ మూదిరాజ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని, తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడెప్పుడు వస్తుందా అని ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు కాసాని ఆనంద్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి**


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పోరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

సంజీవరెడ్డి నగర్, మే 28, ప్రభాతవార్త : అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కార్పోరేటర్ లక్ష్మీ బాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సనత్ నగర్ డివిజన్ బాలయ్య నగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో 21 లక్షలతో విడిసిసి రోడ్డు పనుల కార్యక్రమాన్ని కార్పోరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని కొన్ని వందల కోట్లతో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదని అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించే ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, బాలయ్య నగర్ ప్రెసిడెంట్ సురేష్, వెంకన్న, ఈశ్వర్, అంజయ్య, నరసింహగౌడ్, సరఫ్ సంతోష్, పురుషోత్తం, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు వీరసావర్కర్


వీరసావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న బిజెపి నాయకులు గోవింద్‌రాఠి

గన్‌ఫౌండ్రి,మే 28ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు వీరసావర్కర్ జయంతిని పురస్కరించుకుని కాచిగూడ చౌరస్తాలో ఉన్న వీరసావర్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు గోవింద్ నారాయణ రాఠి,వీర్ సావర్కర్ సేవా సమితి అధ్యక్షులు పద్మాకర్ దీక్షిత్,లక్ష్మికాం త్‌షిం దేలు పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈకార్య క్రమంలో శ్రీనివాస్,నవల్‌కిషోర్ సాంక్లా,పరమేశ్వరి,రమేష్ పాల్గొన్నారు.

## దామోదర్ సావర్కర్ వల్లనే హిందూత్వ నినాదం


సావర్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమర యోధుడు వినాయక్ దామోదర్ సావర్కర్ వల్లనే హిందూత్వ నినాదం వచ్చిందని, బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీ రామన్ చెప్పారు. సావర్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కాచిగూడ క్రాస్‌రోడ్‌లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అఖండ భారత్‌లోని హిందూ మతం తేజోమానంగా ప్రజ్వరిల్లాలని, ఆయన తన రచనల్లో, ఉపన్యాసాలలో ఎన్నో సందర్భాల్లో పేరొన్నారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు జి.రామన్‌గౌడ్, నగర నాయకులు నర్సింగ్‌గౌడ్, జాకీ, జైస్వాల్, కొండయ్య, సాయి, వేణుగోపాల్‌యాదవ్, అనిల్, అలీ, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్‌వారిలో వణుకు పుట్టించిన యోధుడు సావర్కర్: గౌతంరావు


సావర్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గౌతంరావు

హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్య పోరాటంలో వినాయక్ దామోదర వీర సావర్కర్ చేసిన కృషి దేశ ప్రజలలో రగిలించిన స్ఫూర్తిని దేశభక్తిని భారత దేశం నిరంతరం గుర్తిస్తుందని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు చెప్పారు. వీర సావర్కర్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కాచిగూడ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్‌వారిలో వణుకు పుట్టించి ఆంగ్లేయులకు నిద్రలేకుండా చేసిన యోధుడు సావర్కర్ అని గౌతంరావు కొనియాడారు. భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం సావర్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. దేశ చరిత్రలో నిలిచిపోయే వ్యక్తుల్లో సావర్కర్ ఒకరని గౌతంరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ కార్పోరేటర్ ఉమారమేష్‌యాదవ్, అంబర్‌పేట అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్‌రాజ్, సీనియర్ నాయకులు రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### గుండె పోటుతో వ్యాపారి మృతి

చార్మినార్,మే 28 ప్రభాతవార్త : అత్తాపూర్ ప్రాంతానికి చెందిన వ్యాపారి జి.రామ్‌చరణ్ (65) మృతి పట్ల పలువురు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్ తమ్ముడు రామ్ చరణ్ గుండె పోటుతో శనివారం అర్ధ రాత్రి తన నివాసంలో మృతి చెందారు.కాగా రామ్ చరణ్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు వ్యాపారులు తమ సానుభూతిని తెలియజేశారు.మృతి చెందిన జి.రామ్ చరణ్‌కు భార్య,కొడుకులు,కోడళ్లు కలరు.

### రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మైలార్‌దేవ్‌పల్లి,మే 28 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పర్‌పల్లి ఫిల్లర్ నెంబర్ 188 వద్ద శనివారం రాత్రి గుర్తు తెలియని వాహనం 40 నుంచి 50 సంవత్సరాలు వయస్సు గల గుర్తు తెలియని ఓ మహిళను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో గుర్తు తెలియని మహిళ అక్కడకక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన మహిళా మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సురవరం ప్రతాప్‌రెడ్డి జయంతి సభ

చిక్కడపల్లి, మే 28 ప్రభాతవార్త: తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యానికి మారుపేరుగా నిలిపిన గొప్ప రచయిత, సమరయోధుడు సురవరం ప్రతాప్‌రెడ్డి అని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి గోల్కొండ సాహితీ కళాసమితి ఆధ్వర్యంలో సుప్రసిద్ధ సాహితీవేత్త సురవరం ప్రతాప్‌రెడ్డి జయంతి సందర్భంగా అవుసులభానుప్రకాశ్ రచించిన 'అవధాన తెలంగాణ' వ్యాసావళి ఆవిష్కరణ సభ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్రకాశ్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది.

# విశ్వస్ఫూర్తి ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన

నార్సింగి, మే 28 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి సైన్స్ యూనివర్స్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది. గత 17.ఏళ్ల నుంచి ఈ వేదిక ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 400.ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 2.లక్షల పైచిలుకు మందికి ఉచితంగా వైద్య చికిత్సలు అందించి, మందులు కూడా ఉచితంగానే అందిస్తున్నారు. ఆదివారం జరిగిన 400.వ,ఉచిత వైద్య శిబిరానికి గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రజలలోని ఒత్తిడిని, రోగాలను తగ్గించేందుకు గురు విశ్వస్ఫూర్తి సంస్థ ఆసన,ప్రాణాయామ,ధ్యాన మార్గాన్ని పరిచయం చేసిందన్నారు. ఈ పద్ధతి ద్వారా శారీరక, మానసిక రుగ్మతలు తగ్గి ఆరోగ్యవంతులుగా జీవిస్తారని తెలిపారు. సమాజంను సన్మార్గంలో నడిపించేందుకు విశ్వస్ఫూర్తి ప్రతినిధులు చేస్తున్న కృషి అమోఘమన్నారు. కేవలం మందులు ఇవ్వడమే కాకుండా ఫిజియో థెరఫీ, ల్యాబ్ టెస్టులు సైతం ఉచితంగానే చేస్తుండడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇఎస్ఐ ఆసుపత్రి హెచ్ఓడి డాక్టర్ రమేష్, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ వీణ, డాక్టర్ తరుణి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మరియదాస్, డాక్టర్ వర్ష, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.


బండ్లగూడ కార్పోరేషన్‌లోని శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి సైన్స్ యూనివర్స్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు మందులు ఇస్తున్న దృశ్యం

## బిఆర్ఎస్ ప్రభుత్వానికిగుణపాఠం చెప్పేందుకు రాజకీయ పార్టీలు ఏకం కావాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, హై కోర్టు న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్**

అడ్డగుట్ట,మే 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ శకునిగా మారాడని, బిఆర్ఎస్ కుటుంబ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు ఆసన్నమైయ్యాయని తెలంగాణ రాష్ట్ర ప్రత్యామ్నాయ రాజకీయ వేధిక ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, హై కోర్టు న్యాయవాధి నాగుల శ్రీనివాస్ యాదవ్, బిసీ చైతన్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు చీమల జగదీశ్ యాదవ్, తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ ఎస్.డి.రోడ్డులోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదసుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రూ.20 వేలకోట్ల మిగులు బడ్జెట్ ఉందన్నారు. ప్రస్తుతం ముఖ్య మంత్రి కేసిఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం రూ.4 లక్షల 50 వేల కోట్లు అప్పు ఉందన్నారు. బిసిల అభివృద్ధికి కార్పోరేషన్ల బడ్జెట్ లేకుండా పోయిందన్నారు. దీంతో రూ.10 లక్షల నుంచి కోటి రూపాయల రుణాలు ఇచ్చే బ్యాంక్‌లు కూడా లేవన్నారు. బ్యాంక్‌లో ఉన్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం రుణాల రూపంలో అప్పుతీసుకుందన్నారు. నీటి ఎత్తిపోతల ప్రాజెక్టులు తప్పా, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు లేవన్నారు. అందు వల్ల వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీలు ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు గగనం వెంకటస్వామి, ప్రొఫెసర్ వెంకటదాస్, నాగేశ్వర్,రాంబాబు, వడ్డెర సంఘం నేత నర్సింహ్మా,హై కోర్టు న్యాయవాధి సుదర్శన్, కోర్వి క్రిష్ణ స్వామి సేవా సమితి అధ్యక్షులు పిట్ల నాగేశ్, సావిత్రి బాయి పౌండేషన్ అధ్యక్షురాలు పరమేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యామ్నాయ రాజకీయ సమావేశంలో పాల్గొన్న నేతలు నాగుల శ్రీనివాస్ యాదవ్, గగనం వెంకటస్వామి, నాగేశ్వర్ తదితరులు

## పైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటి నూతన కార్యవర్గం


శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటి నూతన కార్యవర్గం ప్రతినిధులు

చార్మినార్, మే 28 ప్రభాతవార్త : పాతబస్తీ బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ఆదివారం దూద్‌బౌలి ఆర్యవైశ్య సంఘంలో జరిగిన సమావేశంలో దూద్‌బౌలి శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటి నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటి చైర్మన్‌గా దోరేటి ఆనంద్ గుప్తా, అధ్యక్షులుగా వెంకటాచలం ముదిరాజ్,ప్రధాన కార్యదర్శిగా కట్టా నరసింహారావు ముదిరాజ్, కోశాధికారిగా సంతోష్ గుప్తా,ముఖ్య సలహాదారులుగా వరకాల యాదగిరి,కట్టా బాలకిషన్ ముదిరాజ్,కల్పగిరి శ్రవణ్ కుమార్,ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్‌చారి,కార్యనిర్వాహక కార్యదర్శిగా ప్రమోద్ కుమార్ ముదిరాజ్,కార్యదర్శిగా నిరంజన్ కుమార్,మనీష్ గౌడ్,అతిథుల కోఆర్డినేటర్‌గా అజయ్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా నవతన్ కుమార్,రాఘవేందర్ ముదిరాజ్,ఎన్.శ్రవణ్ కుమార్,సి.సతీష్ వంశీకృష్ణ,దయాకర్, కిరణ్ చారి,రాకేష్ యాదవ్,విఠల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా దేవాలయం కమిటి చైర్మన్ డి.ఆనంద్ గుప్తా మాట్లాడుతూ అత్యంత వైభవంగా బోనాల జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామని తెలిపారు.

## కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌కు సన్మానం


రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి.నారాయణను సన్మానిస్తున్న బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, మే 28 ప్రభాతవార్త : రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పి.నారాయణను బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఆదివారం హైదర్షాకోట్‌లో బిఆర్ఎస్ నాయకులు రాంప్రసాద్, వెంకటేష్ తదితరులు సత్యనారాయణకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి పార్టీ అధిష్టానం గుర్తించి, గుర్తింపునిస్తుందన్నారు. నారాయణ అంచెలంచెలుగా పార్టీలో ఎదిగారని, పార్టీ అప్పగించిన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ముందుండడం వలన ఆయనకు ఇప్పుడు రాష్ట్రస్థాయి పదవి ఇచ్చి గౌరవించారని తెలిపారు. పదవుల కోసం కాకుండా మనకు అప్పగించిన పనులను విజయవంతం చేయడంపై దృష్టి సారించిన నాయకులకు పదవులు అవే వస్తాయని పేర్కొన్నారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని, తనకు ఈ బాధ్యతను అప్పగించినందుకు ధన్యావాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. తనపై ఉంచిన విశ్వాసంను మరింత పెంచుకునేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానని వివరించారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మరింత కష్టపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, రాజు, లక్ష్మీభాయి, చందు, విష్ణుమూర్తి, ప్రవీణ్, పిపిరెడ్డి, కెఎంరెడ్డి పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా వీరసావర్కర్ జయంతి వేడుకలు


వీరసావర్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజేపీ నాయకులు

నాచారం, మే 28 ప్రభాతవార్త: స్వాతంత్ర సమరయోదులు వీరసవార్కర్ జయంతి వేడుకలను నాచారంలోని బిజెపి అధ్యక్షులు ప్రకాష్ ఆధ్వర్యంలో బిజేపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి రవి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి వీరసావర్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నవీన్, ఉదయ్ కిరణ్ రెడ్డి, రాజి రెడ్డి, దయాగౌడ్, రవదికాంత్, మోర నరసింహ్మ రెడ్డి, పాదం వెంకటేష్, వెంకటేశ్వరరావు, కుమార స్వామి, ఆనంద్ గుప్తా, సాయిగౌడ్, వెంకటేష్ కాందరి, కృష్ణ గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి హయాంలోనే దేశం అన్ని రంగాలలోను అభివృద్ధి


కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

చార్మినార్, మే 28 ప్రభాతవార్త : కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశం అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి చెందిందని ఉత్తర్ ప్రదేశ్ మైనార్టీస్ కమిషన్ సభ్యులు హైదర్ అబ్బాస్ చాంద్ అన్నారు.చార్మినార్ నియోజకవర్గం దారుషిఫాలో ఆదివారం మాజీ రాష్ట్ర బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బా క్రీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ 101 ఎపిసోడ్ లైవ్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో యుపి మైనార్టీస్ కమిషన్ సభ్యులు హైదర్ అబ్బాస్ చాంద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్నదని తెలిపారు.సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బా క్రీ ప్రధాన మంత్రి మన్‌కీ బాత్ అవార్డును ఆల్ ఇండియా షియా మహసాభా అధ్యక్షులు,ఉత్తర్ ప్రదేశ్ మైనార్టీస్ కమిషన్ సభ్యులు హైదర్ అబ్బాస్ చాంద్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షులు అల్కా మనోజ్,బిజెపి నాయకులు హకీం తయ్యాబి,వసీఖ్ రజా,వజాహత్ హుస్సేన్,సాధిక్ అలీ,పి.మహేందర్‌లు పాల్గొన్నారు.

## నేడు పురానాపూల్‌లో ఎంపి అసదుద్దీన్ ఓవైసీ పర్యటన

చార్మినార్,మే 28 ప్రభాతవార్త : ఎంఐఎం అధ్యక్షులు,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఈ నెల 29వ తేదీ సోమవారం చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పురానాపూల్ డివిజన్‌లో పర్యటించనున్నారు.పురానాపూల్ డివిజన్ పరిధిలో దాదాపు మూడు కోట్ల ఏడు లక్షల రూపాయల అభివృద్ధి పనులను సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారని పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్‌తో పాటు పలువురు పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు.డివిజన్ పరిధిలోని పార్ధివాడలో సిసి రోడ్లు,వాటర్ పైప్ లైన్ పనులతో పాటు పలు బస్తీలలో సిసి రోడ్డు పనులను ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ప్రారింభిస్తారని కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు.

## ప్రజా సమస్యలపై అధికార పార్టీ నేతలను ప్రశ్నించాలి : బిజెపి నేతలు


మాట్లాడుతున్న మాజీ మేయర్ బండకార్తిక రెడ్డి

తార్నాక, మే 28 ప్రభాతవార్త: ప్రజా సమస్యలపై అధికార పార్టీ నేతలను ప్రశ్నించాలని బిజేపీ నేతలు మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి పేర్కొన్నారు.డివిజన్ అధ్యక్షుడు రాము వర్మ అధ్యక్షతన బిజేపీ డివిజన్ కార్యవర్గ సమావేశం తార్నాకలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్తికరెడ్డి, మేకల సారంగపాణి మట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో నియోజక వర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ప్రజా సమస్యలపట్ల నాయకులు, కార్యకర్తలు స్పందించాలని కోరారు. ఈ నెల 30 నుంచి జూన్ 30 వరకు జరిగే బీజేపీ కార్యక్రమాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, వీరన్న, పోచయ్య యాదవ్, ఉపేందర్ యాదవ్, సతీష్ రెడ్డి, జయమ్మ, సత్యవతి, భిక్షపతి, వెంకటేష్ గౌడ్, సుబ్బారావు,కేదారి, శ్రీనివాస్ చారి,జమ్మికుంట వేణు, సుక్క గణేష్ ముదిరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీరామారావు

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు**


మురళీధర్‌రావును ఘనంగా సన్మానిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, రంజిత్, ప్రసన్నకుమార్, పద్మారెడ్డి, వసంతరాయలు

నాంపల్లి, మే 28 ప్రభాతవార్త : తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీటవేసి తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వమున్న డా. నందమూరి తారక రామారావు అని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు అన్నారు. ఆర్‌కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఆర్‌కె ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రంజిత్ నేతృత్వంలో నిర్వహించిన శకపురుషుడు డా. నందమూరి తారాక రామారావు శతజయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళీధర్‌రావు నటసార్వభౌముడుగా తెలుగు చలనచిత్రం రంగం ఉన్నంతవరకు ఎన్టీరామారావు తెలుగు ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తూ వెలుగొందుతూనే ఉంటారని అన్నారు. ఎన్టీఆర్‌కు తెలుగుభాషపై పట్టు, పనిమీద గౌరవం, వ్యక్తులపట్ల గౌరవభావం, సొంతపని కంటే వృత్తిని గౌరవించే మనస్తత్వం ఆయన స్వంతమని కొనియాడారు. ప్రముఖ సామాజికవేత్త చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షోపన్యాసంలో ఎన్టీఆర్ తాను నటించిన ప్రతీపాత్రలో పరకాయ ప్రవేశం చేయడం ఆయనకే సాధ్యమైందని, ఆయనను చూసి ఎంతో నేర్చుకున్నామని అన్నారు. ముఖ్యఅతిథి మురళీధర్‌రావు విశిష్ట అతిథులు రంజిత్, ప్రసన్నకుమార్, దుర్గారావు, డా. వీరభోగ వసంతరాయలు, జెఎన్.రాజేంద్ర, పద్మారెడ్డి, డా. రవీంద్ర, శ్రీనివాసాచార్యులు తదితరులతో కలిసి వివిధరంగాల్లో విశేష సేవలందించిన బిక్కునాయక్, చంటి మాస్టర్ ప్రముఖులను ఎన్.టి.ఆర్ పురస్కారాలతో సత్కరించారు.

### విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కాలేరు


ఉచితంగా అడ్మిషన్లు ఇప్పించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను అభినందిస్తున్న తల్లిదండ్రులు

హైదరాబాద్, మే 28 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గంలో పేద పిల్లల చదువులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అండగా నిలుస్తున్నాడు. పాఠశాల విద్య నుంచి జూనియర్, ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు తగిన సహకారం అందిస్తు న్నారు. వారి చదువులకు చేదోడువాదోడుగా నిలుస్తు న్నారు. విద్యార్థులకు సీట్లు ఇప్పించడం, యాజమా న్యాలతో మాట్లాడి ఫీజుల్లో రాయితీ కల్పిస్తూనే ఆయన నేరుగా కొంతమంది విద్యార్థులకు తన సొంత డబ్బు తో ఫీజులు చెల్లిస్తున్నారు. ఇటీవల అంబర్‌పేట పటేల్ నగర్‌కు చెందిన రూప అనే విద్యార్థిని స్థానిక లకోటి యా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో 9.5 జిపిఎతో ఉత్తీర్ణురాలైంది. అదే పాఠశాలలో చదువుతున్న అనూష 9.0జిపిఎతో, గోల్నాక ముం తాజ్ స్కూల్‌లో చదివిన చరణ్ ఉత్తీర్ణత సాధించింది. ఈ ముగ్గురు విద్యార్థులను బాగ్‌అంబర్‌పేట, డిడికాలనీ లోని శ్రీచైతన్య కళాశాలలో ఎంపిసి విత్ ఐఐటిలో ఉచితంగా సీట్లు ఇప్పించి వారి భవిష్యత్తుకు మార్గం చూపారు. కొందరు పేద ప్రతిభగల విద్యార్థులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఫీజులు చెల్లిస్తూ విద్యార్థుల చదువులకు ఆసరగా నిలుస్తున్నారు.

## చైతన్యపురిలో చైన్ స్నాచింగ్

ఎల్.బి.నగర్, మే 28 ప్రభాతవార్త : చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బంగారు గొలుసును దొంగిలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తుడి మెడలో ఉన్న బంగారు చైన్‌తో ఉడాయించిన గుర్తు తెలియని ఇద్దరు దుండగులు. చైతన్యపురి చౌరస్తా వద్ద ఆదివారం తెల్లవారు జామున 4 గంటలకు మాదన్నపేటకు చెందిన లింగాల సాయిప్రసాద్(25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి (జెన్‌పాక్ట్ ఉప్పల్), అతని స్నేహితుడు పవన్‌తో కలిసి టిఫిన్ కోసం చైతన్యపురి చౌరస్తాకు వచ్చారు. అదే సమయంలో ఇద్దరు గుర్తు తెలియని దుండగులు నంబర్ ప్లేట్ లేని నల్ల రంగు పాత యాక్టివా ద్విచక వాహనంపై దిల్‌సుఖ్‌నగర్ నుండి వచ్చి అతడి మెడలోని 4 తులాల బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి ఉడాయించారు. నాలుగు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని బాధితుడు చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నేడు తెలంగాణకు హరితహారంపై సమావేశం

**జిల్లెడు చౌదరిగూడ, మే 28,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం తెలంగాణకు హరిత హారం కార్యక్రమంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు హజరు కావాలని ఆయన కోరారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంబమవుతుందని ఆయన పెర్కోన్నారు.

## అడవిలో గుర్తు తెలియని వాహనం దగ్ధం



సంఘటన స్థలంలో విచారిస్తున్న పోలీసులు

**జిల్లెడు చౌదరిగూడ, మే 28,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల అడివిలో గుర్తు తెలియని వాహనం దగ్ధమైన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద ఎల్కిచర్ల అడివికి వాచర్‌గా పని చేస్తున్న వ్యక్తి అజార్ ఆదివారం ఉదయం అడివిలోని రాజచకాలువ వద్ద వెల్తుండగ అక్కడ కానిపోయిన కారు కనిపించింది. దీంతో వెంటనే అజార్ పోలీసులకు సయాచారం అందదించాలడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. కారును గుర్తు తెలియని వ్యక్తులు తీసుకువచ్చి దగ్ధం చేసినట్లు వారు గుర్తించారు. కారులో మనుషులు ఎవ్వరు లేనట్లు వారు తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సక్రం తెలిపారు.

## ఉచిత ఆటో సర్వీస్ ప్రారంభం



వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**శంకర్‌పల్లి, మే 28 ప్రభాతవార్త:** గత 20 సంవత్సరాలుగా ప్రజా సేవలోనే తరిస్తున్న ఎంపిటిసి బొల్లారం ప్రవళిక వెంకట్‌రెడ్డి దంపతులు ప్రజల సౌకర్యార్థం ఉచిత ఆటో సర్వీస్‌ను అందుబాటులోకి తెచ్చారు. పొద్దుటూరు గ్రామం నుంచి పొద్దుటూరు క్రాస్ రోడ్డు వరకు ఈ ఉచిత ఆటో సర్వీస్‌ను వారు ఆదివారం ప్రారంభించారు. ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ గొప్ప సహాయాన్ని ఆ గ్రామ సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రవళిక వెంకట్‌రెడ్డి దంపతులు మాట్లాడుతూ తాను ప్రజా సేవలో తొలుత పంచాయతీ వార్డు సభ్యునిగి, ఆ తర్వాత పొద్దుటూరు గ్రామ ఉప సర్పంచ్‌గా, అనంతరం ఎంపిటిసిగా, మరోసారి గ్రామ సర్పంచ్‌గా, మరోసారి ఎంపిటిసిగా పని చేశానని గుర్తు చేశారు. ఇదంతా ప్రజల ఆశీర్వాదం వల్లే జరిగిందని, దానికి ప్రతిగా తాను చేసే ఈ చిన్న చిన్న ప్రజా సేవ పెద్దది కాదని అన్నారు. ఏమిచ్చి మీ రుణం తీర్చుకోగలనని భావోద్వేగానికి లోనయ్యారు. గతంలో నీటి కొరత కారణంగా ఉచిత వాటర్ ట్యాంకర్‌ను ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చే ప్రయత్నం చేశానని గుర్తు చేశారు. గత నాలుగు సంవత్సరాల నుంచి మిషన్ భగీరథ నీరు గ్రామానికి రావడంతో తాగు నీటటి సమస్య తగ్గిందని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు ప్రారంభించిన ఉచిత ఆటో సర్వీస్ ఉదయం నుంచి రాత్రి వరకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ సురకంటి మల్లారెడ్డి, పంచాయతీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మొయినాబాద్, మే 28 ప్రభాతవార్త:** గుజరాత్‌కి చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదానికి గురై ఒకరు అక్కడికక్కడే చనిపోగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గుజరాత్‌కి చెందిన మతుకియ రవి, శబాలియా అభిషేక్‌లు సిమెంట్ ప్రికాస్ట్ వాల్ వ్యాపారంలో సూపర్‌వైజర్లుగా పని చేస్తున్నారు. ద్విచక్రవాహనంపై శనివారం ఉదయం 11 గంటలకు వారు హిమయత్‌నగర్‌కి వస్తుండగా మార్గమధ్యలో రాణి ఇంజన్ వాల్ వద్దకు రాగానే టిప్పర్ అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొంది. ఈ సంఘటనలో మతుకియ రవి అక్కడికక్కడే మరణించగా, వెనుక కూర్చున్న అభిషేక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అతనిని వెంటనే ఆలీవ్ హాస్పిటల్‌కు తరలించారు. మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## అయ్యప్ప ఆలయానికి వెండి విరాళం



వెండిని విరాళంగా అందజేస్తున్న దృశ్యం

**శంకర్‌పల్లి, మే 28 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయానికి కీ.శే మాడిశెట్టి వెంకటేశం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మాడిశెట్టి రాజశేఖర్ రెండు కిలోల 11 తులాల వెండిని ఆలయ కమిటీ సభ్యులైన దండు మోహన్, మిరియాల శ్రీనివాస్ తదితరులకు ఆదివారం విరాళంగా అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ దేశంలోనే ఇటువంటి అయ్యప్ప దేవస్థానాలు చాలా తక్కువ ఉన్నాయని అన్నారు. కేరళలోని శబరిమలై దేవాలయం తరహాలో శంకర్‌పల్లిలో అయ్యప్ప దేవాలయాన్ని స్థానిక భక్తులు నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ సాత ప్రవీణ్‌కుమార్, జూలకంటి పాండురంగారెడ్డి, అడ్వకేట్ విశ్వేశ్వర్, మణిగార్డెన్ శ్రీనివాస్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగి యువకుడి మృతి

**కంగ్టి, మే 28, ప్రభాతవార్త:** గొర్రెలను మేపుకుంటూ అటుగా ఉన్న నదిలో నీరు తాగేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు నీట మునిగి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన నిజామాబాద్ జిల్లా బీర్కూర్ ప్రాంతంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం... మండలం లోని నాగూర్(బి) గ్రామానికి చెందిన హుల్గోండ (15) తోటి వారితో కలిసి నిజామాబాద్ జిల్లాలో గొర్రెలు మేపేందుకు వెళ్లాడు. రోజు మాదిరిగా ఆదివారం తోటి వారితో కలిసి గొర్రెలు మేపుతుండగా దాహం వేయడంతో అటుగా ఉన్న బీర్కూర్ నదిలో నీరు తాగేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు నదిలో మునిగి మృత్యువాద పడ్డాడు. విషయాన్ని గమనించిన తోటి వారు కాపాడే యత్నం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. నిజామాబాద్ జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి శవానిఇక బాన్వాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆదివారం నాగూర్(బి) గ్రామంలో యువకుడు హుల్గోండకు కన్నీటి వీడ్కోలు పలికారు.

# ఎన్టీఆర్ నిబద్ధత గల గొప్ప సంస్కర్త

### టి.దేవేందర్‌గౌడ్, మాజీ ఎంపీ

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మే 28, (ప్రభాతవార్త) :** రాజకీయాలతో అంత వరకు ఎటువంటి సంబంధం లేకున్నా... పార్టీ ఏర్పాటు చేసిన తొలి రోజు నునంచి సమాజాన్ని మార్చాలి... ప్రజలకు మేలు చేయాలని అని తపన పడి అధికారంలోకి వచ్చాక అందుకు అనుగుణమైన గొప్ప నిర్ణయాలు తీసుకొన్న నిబద్ధత కలిగిన మహామనిషి ఎన్టీ రామారావు, నిజానికి, ఆయన తీసుకొన్న నిర్ణయాలు చూస్తే అయననొక సంఘసంస్కర్తగా పేర్కొనాలి. రాజకీయాల మాయామర్మం తెలియని రాజనీతిజ్ఞుడాయన. తెలుగుదేశం పార్టీలో నన్ను తొలుత బాగా ప్రోత్సహించిన వారు ఎన్టీఆర్ కాగా, ఆ తర్వాత చంద్రబాబునాయుడు. 1988లో జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎన్నికలు ప్రత్యేక్ష పద్ధతిలో జరిగినప్పుడు ఎన్టీఆర్ నాకు రంగారెడ్డి జిల్లా ఛైర్మన్‌గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారు. నా గెలుపు కోసం తన చైతన్య రథంపై నన్ను ఎక్కించుకొని జిల్లా వ్యాప్తంగా 3 రోజుల పాటు ప్రచారం చేశారు. నేను పెద్ద మెజారిటితో గెలుపొందినప్పుడు ఆనందంతో పొంగిపోయారు. ఆ రోజులలో నేను ఎక్కువగా ప్రజా సంబంధాలు పెట్టుకునేవాణ్ణి. నా దృష్టికొచ్చిన కొన్ని జటిల సమస్యలను ఎన్టీఆర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తే ప్రజలకు కలిగే ప్రయోజనం గురించి చెప్పే వాణ్ణి. చిన్న వాణ్ణినే కారణంతో ఆయన ఏ నాడు నేను చెప్పిన అంశాలను తేలిగ్గా తీసుకొనేవారు కాదు. పైగా 1991లో నన్ను పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన పొలిట్‌బ్యూరోలో సభ్యునిగా తీసుకొని నాకు ఎనలేని గౌరవాన్ని, ప్రముఖ్యతను కల్పించారు. పార్టీ తీసుకునే అనేక నిర్ణయాలతో నా సలహా సూచనలు ఉండేవి. 1994 ఎన్నికలు జరగడానికి 6 నెలల ముందే నన్ను మేడ్చల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. ఆ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది. ఎన్టీఆర్ తన తొలి క్యాబినేట్‌లో నాకు స్థానం కల్పించి 3 కీలక శాఖలు అప్పజెప్పారు. మంత్రిగా ప్రమాణం చేసే వరకు నాకు 2 శాఖలు ఇండిపెండెంట్ ఛార్జీతో ఇస్తున్నట్లు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయన తనకెంతో ఇష్టమైన మద్యపాన నిషేదం శాఖను కూడా నాకు కేటాయించారు. నేను తొలిసారి ఎమ్మెల్యే యావత్ రాష్ట్రం ఆసక్తిగా గమనిస్తున్న మద్యనిషేదం బాధ్యతను నా భుజస్కంధాలపై పెట్టినందుకు నాకు మొదట్లో కొంచెం జంకు కలిగింది. అయితే, నా మనస్సును చదివినట్లుగా ఆయన నాతో ఈ శాఖను నిర్వహించడానికి ఇప్పుడు సమర్థుడు, నిజాయితీపరుడైన వ్యకినత కావాలి... అందుకు మీరే సరైన వారు బ్రదర్ అంటూ ఎంతో అభిమానంగా ఆయన నా భుజం తట్టడంతో నాకు కొండంత ధైర్యం కలిగింది. ఎన్టీఆర్ ఆలోచనలకు అనుగుణంగానే వారి మార్గదర్శనంలో ఎంతో నిబద్ధతతో నాకు అప్పగించిన 3 శాఖలను నిర్వహించాను. నాకు కేటాయించిన సహకారా శాఖలో ఆ నాడు చోటుచేసుకున్న కొన్ని అపసవ్య పద్ధతులను సరిచేసేందుకు మ్యూచువల్లీ ఎయిడెడ్ యాక్ట్‌ను తయారు చేసి ఆమోదం కోసం ఆయన వద్దకు వెళ్లినప్పుడు రాజకీయ ప్రమేయం లేని సహాకార చట్టం తేవడం ఎంతో ముదావహం. రైతులకు పూర్తిగా అధికారం ఇవ్వాల్సిందే అంటూ సహకార రంగంలో ఓ చారిత్రాత్మక మార్పునకు ఆమోదం తెలిపారు. అంతకుముందే ఆయన ప్రవేశపెట్టిన మాండలిక వ్యవస్థ, ఏకగవాక్ష విధానం, స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు మహిళలకు ఆస్తి హక్కు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు తదితర సంస్కరణలు ఆ నాడు సమాజాన్ని అభివృద్ధి పథం వైపు వేగంగా నడిపించాయి. రాజకీయంగా, సామాజికంగా విప్లవాత్మక మార్పులకు దోహదం చేశాయి. సామాన్యులకు, యువతకు, విద్యాధికులకు రాజకీయ అవకాశాలు కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్. ఇక వ్యక్తిగతంగా మా ఇద్దరి మధ్య ఉండే అనుబంధం గురించి చెప్పాలంటే ఎన్టీఆర్ నా పట్ల పుత్రవాత్సల్యం చూపేవారు. 1994లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపూరంలో పర్యటించేటప్పుడు నన్ను తీసుకువెళ్లేవారు. నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు తీరు తెన్నులు, పార్టీ విషయాలపై సమాచారం సేకరించి నేను ఆయనకు వివరించే వాణ్ణి. ఓ సారి మేము హిందూపూర్ వెళ్లినప్పుడు ఆ రాత్రి అక్కడే బసచేశాం. మరుసటి రోజు ఉదయం 6 గంటల సమయంలో నేను దంతధావనం ముగించుకొని ఆ రోజు దినపత్రికలు తిరగేస్తుంటే... అన్నగారు వెంటనే రమ్మంటున్నారంటూ నాకు కబురొచ్చింది. అప్పటికింకా నా స్నానాదికాలు పూర్తి కాలేదు. కానీ, ఏం అర్జెంటోనని ఆలోచిస్తూ ఉన్నపళంగా ఆయన వద్దకు వెళ్లాను. అప్పటికే ఆయన టేబుల్ మీద బ్రేక్‌ఫాస్ట్ సిద్దంగా ఉంది. నన్ను చూడగానే రండి బ్రదర్ కూర్చోండి అని స్వహస్తాలతో ఓ ప్లేట్‌లో బ్రేక్‌ఫాస్ట్ వడ్డించి నాకు అందించారు తినమని. ఎన్టీఆర్ భోజన ప్రియులు. అలాగే గొప్ప అతిథేయి. ఆయన ప్రేమతో వడ్డించిన ఫలహారం ఎవరైనా పూర్తిగా తినాల్సిందే. ఆహార పదార్థాలను వేస్ట్ చేయడం ఆయనకు ఇష్టం ఉండేది కాదు. ఎన్టీఆర్‌తో నాకు మరచిపోలేని అనేక మధురానుభూతులన్నీ రాయాలంటే అవన్నీ ఓ పుస్తకం అవుతుంది. అనురాగం, అప్యాయత, ప్రేమలకు ప్రతిరూపం ఆయన. ఎన్టీఆర్ వచ్చాకనే రాజకీయాలకు విలువ పెరిగింది. గౌరవం లభించింది. ఆయన తన జీవితంలోని విలువైన అనుభవాలను రంగరించి వాటిని ప్రజాజీవితంలో అమలు చేసి బడుగుబలహీన వర్గాలకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారు. ఆ మహానుభావుడి దివ్యస్మృతికి నా నివాళి.



ఎన్టీఆర్‌తో రంగారెడ్డి జిల్లాలో ప్రచారం చేసిన దేవేందర్‌గౌడ్



ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులు

## ఎంపిని కలిసిన అయ్యవారిగూడ సర్పంచ్

**యాచారం, మే 28 ప్రభాతవార్త** మండల పరిధిలోని అయ్యవారిగూడ గ్రామ సర్పంచ్ నేనావత్ గంగా లచ్చిరాంనాయక్ ఆదివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయనను కోరగా తక్షణం స్పందించిన ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన నిధుల నుండి రూ. 20 లక్షలు కేటాయించారు. గ్రామాభివృద్ధికి అడిగిన వెంటనే రూ. 20 లక్షల నిధులు కేటాయించినందుకు గాను సర్పంచ్ గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క మహేందర్‌యాదవ్, వార్డు సభ్యులు మోతీలాల్, నక్క పాండరి, సాటు వెంకటయ్య, నేనావత్ లచ్చా తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రాచరిక, కీచక పాలనకు చరమగీతం పలకాలి

### బిజెపి మహిళామోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మహిళామోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు గీతామూర్తి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిటిసి శోభారాణి

**ఘట్‌కేసర్, మే 28, ప్రభాతవార్త:** రైతుల సమస్యలపై ప్రశ్నించిన బిజెపి ప్రజాప్రతినిధులను సమావేశం నుంచి మంత్రి మల్లారెడ్డి బయటకు గెంటివేయించడం అప్రజాస్వామిక చర్య అని బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు కె. గీతామూర్తి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని రాయల్‌కుటీర్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి-ఎంపిటిసి శోభారాణిపై అధికారపార్టీ మహిళా ప్రజాప్రతినిధులు దౌర్జన్యం చేసి బయటకు ఎత్తుకెళ్లడంపై ఆమె ప్రెస్‌మీట్‌లో ఖండించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్‌లో శనివారం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలపై మంత్రి మల్లారెడ్డి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో రైతుల నుంచి వరిధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఎండకు, వానకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువెళ్తే బలవంతంగా వారిని బయటకు పంపించారని పేర్కొన్నారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, అంకుశాపూర్ ఎంపిటిసి కొమ్మిడి శోభారాణిలు సమావేశంలో రైతుల సమస్యపై ప్రశ్నించగా బీఆర్ఎస్ పార్టీకె చెందిన జవహర్‌నగర్ మేయర్ కావ్యతో పాటు మహిళా ఎంపిపిలు, ఎంపిటిసిలు వారిని అడ్డుకొని బయలకు లాగిపడేశారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, మంత్రులు, ఎమ్మెల్యేలు మహిళా ప్రజాప్రతినిధులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని మేడ్చల్ కలెక్టరేట్‌లో కీచక పర్వంలాగా ప్రవర్తించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఎంపిటిసిపై జరిగిన దాడిపై జాతీయ మహిళా కమీషన్‌ను ఆశ్రయిస్తామని, ఓమహిళా ప్రజాప్రతినిధిపై దాడి చేస్తే రాష్ట్ర మహిళా కమీషన్ ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రశ్నించారు. రాష్ట్ర గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు సైదులు దిల్లీలో జాతీయ మహిళా కమీషన్ ఎదుట క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు. కేసీఆర్ రాచరిక, కీచక పరిపాలనకు చరమ గీతం పలికే రోజులు అసన్నమయ్యాయని, బీఆర్ఎస్‌లో ఉన్న మహిళా ప్రజాప్రతినిధులు బయటకు వచ్చి మాట్లాడాలని వారికి కూడా ఇదే పరిస్థితి ఎదురయ్యే సమయం ఉంటుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అక్రమాలు, ఆరాచకాలు అధికమయ్యాయని తెలంగాణలోని మహిళా ప్రజాప్రతినిధులు తమ హక్కులు, రక్షణ కోసం ఐక్యంగా పోరాడేందుకు సమిష్టిగా ముందుకు రావాలని గీతా మూర్తి సూచించారు. ఎంపిటిసి శోభారాణి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి కనుసైగలతోనే తనపై మేడ్చల్ కలెక్టరేట్‌లో దాడి జరిగిందన్నారు. మంత్రి మల్లారెడ్డి కార్యక్రమాలు, సమావేశాల్లో తనను మూడు అందరి ముందు మహిళా ప్రజాప్రతినిధిగా చూడకుండా అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యపై ప్రశ్నిస్తే తనను బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు బలవంతంగా బయటకు ఎత్తుకు పోయి అగౌరవపరిచారని దీనిపై న్యాయపోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. తనపై దాడి జరిగితే కలెక్టర్, జడ్పీచైర్మన్, అదనపు కలెక్టర్‌లు ఏలాంటి స్పందించలేదని ఈఘటనకు కలెక్టర్ బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చ కార్యదర్శి నిర్మలరెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకురాలు శ్రీసుధ, రాణిసుధాకర్, బాగా గీతారామ్, జిల్లా కార్యదర్శి సరితారావు, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షురాలు గీతారెడ్డి, కోశాధికారి విజయ, బోడుప్పల్ అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు మెట్టు నర్సింహ్మరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొటగిరి ప్రభంజన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డుసభ్యులు బెలే సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని పరామర్శించిన సిఎం కెసిఆర్



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తల్లి పద్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్,మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు తదితరులు

**ఇబ్రహీంపట్నం, మే 28, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిష్‌రెడ్డి తల్లి కీ॥శే మంచిరెడ్డి పద్మమ్మ దశదిన కర్మకు ఆదివారం ముఖ్య మంత్రి కెసిఆర్ హాజరయ్యారు. ఆయన వెంట మంత్రులు సబితారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డిలు హజరై ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి కుటుబసభ్యులను పరామర్శించి కీ॥శే మంచిరెడ్డి పద్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే సోంత గ్రామం ఎలిమినేడులో జరిగింది.ముఖ్య మంత్రి హైదరాబాద్ నుండి ఎలిమినేడుకు హెలిక్యాప్టర్‌లో చేరుకొని అక్కడి నుండి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ఇంటికి నేరుగా చేరుకున్నారు.కార్యక్రమంలో ఎంపిలు నామ నాగేశ్వర్ రావు.రంజిత్ రెడ్డి,ఎమ్మెల్సీలు శంబీపూర్ రాజు,ఎమ్మెల్యేలు బాల్క సుమన్, ప్రకాష్ గౌడ్,జెడ్పి చైర్‌పర్సన్ తీగల అనితాహరినాద్ రెడ్డి,మాజి ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకట్‌రమణారెడ్డి,జాల్లా రైతు బందు సమితీ అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, ఎంపిపి కృపేష్,మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 30 నుంచి మహాజన్ సంపర్క్ అభియాన్

### -బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్

**జహీరాబాద్ (మొగుడంపల్లి), మే 28, ప్రభాతవార్త:**

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 9 సంవత్సరాల పాల నను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30వతేదీ నుంచి జూన్ 30 వరకు నెల రోజుల పాటు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో మండల పార్టీ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి పి సుధీర్ కుమార్, అసెంబ్లి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపలో అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందని గుర్తు చేశారు. ప్రజాకంతకంగా మారిని బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం తెలంగాణ ప్రజలపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షులు సురేష్, శ్రీకాంత్, రవి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజిరెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు ప్రభు, సిద్దరెడ్డి, రాజ్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, నాందేవ్, సుభాష్, ప్రకాశ్, బస్వరాజ్, పాండు, రాములు, శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ కమిటి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం రాక

**జహీరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తేదీన టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోందరాం జహీరాబాద్ పట్టణానికి రాను న్నట్లు నియోజకవర్గ కన్వీనర్ ఆశప్ప మొగుడంపల్లి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని పస్తాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ జన సభ కార్యాలయాన్ని కోదండ రాం ప్రారంభించనున్నట్లు ఆశప్ప వివరించారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని టీజెఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆశప్ప వినతి చేశారు.

## రోడ్డు మరమ్మతులకు రూ.1,50,000 మంజూరు

**శివ్వంపేట, మే 28 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం రెడ్యా గిరి జన గిరిజన తండా గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న చంది గ్రామం నుండి రూప్‌సింగ్ తండా వరకు మట్టి రోడ్డు (గ్రావెల్స్) వర్షాకాలంలో చెడిపోతుందున్న విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త తన నిధుల నుండి 1 లక్షా 50 వేల రూపాయలు మంజూరు చేయించి దానికి సంబంధించిన ఆర్డర్ కాపీని రెడ్యా తండా సర్పంచి రంగీలా ఆంజనేయులుగౌడ్‌కు అందజేయడం జరిగింది. మండల అభివృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని మహేష్‌గుప్త అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ నాయక్, సీతారాం తండా రాజేందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు పోచాగౌడ్, నాయకులు శ్రీను నాయక్, వార్డు సభ్యులు బాబులాల్, ప్రకాష్, కిషన్, రవి, దేవన్, దుద్య, శ్రీకాంత్, భాస్కర్ ఉన్నారు.

## 31న బ్రాహ్మణ సంక్షేమ భవనం ప్రారంభం

**పెద్దశంకరంపేట, మే 28 ప్రభాతవార్త:** ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లిలో రూ.13 కోట్లతో నిర్మించిన బ్రాహ్మణ సంక్షేమ భవనాన్ని సిఎం కేసీఆర్ ప్రారంభిస్తారని, ఈ కార్య క్రమానికి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని ధూప దీప నైవేద్య, అర్చకసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖరశర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్షేమ భవనం ప్రారంభానికి అన్ని జిల్లాల నుండి అర్చకులు తరలిరావాలని కోరారు.



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న మున్సిపల్ చైర్మన్‌కొండల్‌రెడ్డి, చిత్రంలో ఆస్పత్రి ఎండి అపురుప్‌రెడ్డి

## ఉచిత వైద్యశిబిరానికి అన్యూహ స్పందన

**ఘట్‌కేసర్ రూరల్, మే 28, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో ఆదివారం నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో 280 మంది రోగులకు వైద్యసేవలు అందించినట్లు నిర్వహకులు తెలిపారు. అన్నోజిగూడ జడ్పీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అనురాగ్ యూనివర్శిటీ వారిచే ప్రారంభించబడిన నీలిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని ఎండీ. పల్లా అపురుప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. దాదాపు 330 పడకలతో ఆస్పత్రిలో రోగులకు అన్ని రకాల వైద్యసేవలు 24 గంటల పాటు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి, నాయకులు బద్దం జగన్‌మోహన్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, జితేందర్ నాయక్, కేఎం.రెడ్డి, బి.రాజేశ్వర్‌రెడ్డి, తిలక్‌నాయక్, కొమ్ముల ప్రశాంత్, చక్రపాణిగౌడ్, నీలిమ ఆస్పత్రి డాక్టర్లు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సుప్రభాత్ టౌన్‌షిప్‌లో..



ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న కాకతీయ ఆస్పత్రి వైద్యులతో కాలనీ అసోసియేషన్ సభ్యులు

**ఘట్‌కేసర్ రూరల్, మే 28, ప్రభాత వార్త:** మండలంలోని కొర్రెముల పరిధిలోని సుప్రభాత్ టౌన్‌షిప్‌లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన లభించిందని టౌన్‌షిప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారి రాజయ్య తెలిపారు. టౌన్‌షిప్‌లోని కమ్యూనిటీ హాలులో కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఫీర్జాదిగూడ కాకతీయ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరంలో రోగులకు ఉదర కోశ వైద్యసేవలు, ఎముకల వైద్యనిపుణులతో పాటు పలువురు డాక్టర్లు పాల్గొని రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యనిపుణులు రోహిత్‌రెడ్డి, సంపత్‌రెడ్డిలు పాల్గొన్నారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆళవందార్ వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మిత్రులు

**కడ్తాల్, మే 28 ప్రభాతవార్త :** ఆనందం, ఉద్వేగం, ఆప్యాయత పలకరింపులు చిన్ననాటి జ్ఞాపకాలు చిలిపి ముచ్చట్లు, సెల్ఫీలు మధురమైన జ్ఞాపకాలతో ఆ ప్రాంతమంతా సందడిగా నెలకొంది. కడ్తాల్ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997, 1998 బ్యాచ్‌లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులందరు ఆదివారం మైసిగండిలో తమ 25వ సంవత్సరాల సిల్వర్ జూబ్లి వేడుకను ఆత్మీయంగా జరుపుకున్నారు. చిన్ననాటి స్నేహాన్ని, చదువుకున్న రోజులలో చేసిన చిలిపి పనులను ఒక్కొక్కరు తమ బాల్య స్మృతులను, నెమరు వేసుకున్నారు. చదువుకున్న పాఠశాలలకు, పలు సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్, సిఐ శివ, ఎస్సై రాంలాల్, ఉప సర్పంచ్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జావిద్, లక్ష్మణాచారి, కృష్ణ, వెంకటేష్, మల్లేష్, శ్రీశైలం, ఊర్మిళ, కవిత, శ్రీలత, మంజుల, స్వప్న, శ్రీను, కరీం, కరుణాకర్, మల్లేష్ పాల్గొన్నారు.

## అధ్యాపక నియామకాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**మొయినాబాద్, మే 28 ప్రభాతవార్త:** గురుకులాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక నియామకాల భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి డా.శారదా వేంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని గౌలిదొడ్డి (బాలికలు)లో గణితం 2, ఫిజిక్స్ 2, కెమిస్ట్రీ 3, జువాలజీ 1, నార్సింగి (బాలికలు) ఫిజిక్స్1, చిల్కూరు (బాలురు) ఫిజిక్స్1 సబ్జెక్టులలో ఖాళీలు ఉన్నాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసి ఐఐటి, నీట్ పరీక్షల శిక్షణలో పదేళ్ల అనుభవం ఉండాలని, ఐఐటి, నీట్ పరీక్షల మాదిరి ప్రశ్న పత్రాల తయారీ అనుభవం ఉండాలని, రెండు ఏండ్ల పాటు బోధన చేయడానికి ఒప్పంద పత్రం రాసి ఇవ్వాల్సి ఉంటుందని డా.శారదా వేంకటేష్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు గౌలిదొడ్డిలోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో జూన్ 3న జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## బదిలీలు పదోన్నతులు సకాలంలో చేపట్టాలి

### -ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు సదానందం

**జహీరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదిలీలు, పదో న్నతులు సకాలంలో చేపడితేకాని విద్యా ప్రమాణాలు మెరుగుపడే అవ కాశాలు ఉండవని, అందుకు ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్న తులు కల్పించాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సదానందం డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్టీయు జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబేర్ అలీలో కలిసి జహీరాబాద్ డివిజన్‌కు వచ్చిన సందర్భంగా సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సదానందం మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా ప్రభుత్వం బదిలీలు, పదోన్నతుల చేపట్టపోవడం విస్మ యాన్ని కల్గిస్తోందని, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించడమే అవుతుందని విచారం వ్యక్తం చేశారు. పాఠశాలల పరిశుభ్రతకు స్కావెంజలు నియమించాలని డిమాండ్ చేశారు. 317 స్పౌజ్ టీచర్ల సమస్యను తొల గించి వారికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం బకాయి పడ్డ 3 డిఏల తోపాటు ఆర్థిక పరమైన బిల్లులను క్లీయర్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు హాఫీజన, జహీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి షకీల్ ఆహ్మద్, అలీ నాజర్ తదితరులు పాల్గొన్నారు.

### విద్య విజ్ఞానం అందించే దిశగాఆలిస్ బ్లూ

సీఎస్ఆర్ కార్యక్రమం ద్వారా విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్న బెంగళూరు చెందిన ప్రముఖ స్టాక్‌బ్రోకింగ్ సంస్థ ఆలిస్ బ్లూ విద్య విజ్ఞానాన్ని అందిస్తుంది. విజ్ఞానం మెరుగైన జీవితాన్ని అం దిస్తుంది. అందుకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్యను అందించేందుకు కృషి చేస్తుంటాయి. అయితే ఇప్పటికీ చాలా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు సరైన విద్య అందడంలేదు. అలాంటి వాటిలో తమిళనాడులో ఈరోడ్ కూడా ఉంది.